

దీపావళి సందర్భంగా ఒంగోలులోని తమ నివాసంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేస్తున్న మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు.

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 2 నవంబరు 2024 పేజీలు 8

# పేదల ఆనందమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



**అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఇచ్చిన మాట ప్రకారం 'సూపర్ సిక్స్' పథకాల అమలు**

**'దీపం-2.0' పథకంతో పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం**

**మహిళలకు ఉచిత సిలిండర్లను పంపిణీ చేసిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సేవ, సంక్షేమాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం ఒంగోలు సంతపేటలోని బాలాజీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నిర్వహించిన 'దీపం - 2.0' పథకంలో భాగంగా పేదలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మేయర్ గంగాడ సుజాత, డి.ఎస్.ఓ. ఎస్.పద్మశ్రీ, ఆర్.డి.ఓ లక్ష్మీప్రసన్న, ఐ.ఓ.సి.ఎల్. అధికారులు కూడా అతిధులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మరో ప్రతిష్టాత్మకమైన దీపం-2.0 పథకాన్ని అమలులోకి తెస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అయిదు నెలల్లో ఇప్పటికే ఎన్.టి.ఆర్ పెన్షన్ల ద్వారా ఆర్థిక ప్రయోజనాన్ని పాట అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఉచితంగా ఇసుకను అందిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ఆర్థిక ప్రయోజనం పొందేందుకు అర్హులందరూ ఈ.కె.వై.సి చేసుకోవాలని మంత్రి చెప్పారు. టిడ్కో ఇళ్లను కూడా త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. ఎస్.సి కార్పొరేషన్‌కు డ్వాక్రా సంఘాలను అనుసంధానం

మిగతా 3లో

# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా కూటమి

**మాట తప్పని ఎన్డీయే ప్రభుత్వం - అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**

**కారుమంచిలో లబ్ధిదారులకు పింఛను అందజేసిన మంత్రి డాక్టర్ స్వామి**



టంగుటూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం కారుమంచిలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు పింఛను నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇంతకు ముందు 3 వేలు ఉన్న పెన్షన్‌ని 4 వేలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7 వేలు పెన్షన్‌ను గత జులైలో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెలా కచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒకటో తేదీన ప్రభుత్వ సెలవు వస్తే

మిగతా 3లో





8 లో...

## ఇంటింటా వెలుగుల దీపావళి

ఒంగోలులో ఆసక్తిగా నరకాసురవధ



**సూపర్ సిక్స్ హామీలన్నీ సమర్ధవంతగా అమలు**

**ఈపురుపాలెంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ వెంకటమురళి**

# ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకం ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జవాబుదారీతనం, చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం-2 పథకాన్ని కలెక్టర్ వెంకటమురళి, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్యలు ఈపురుపాలెంలో శుక్రవారం ప్రారంభించారు. ఉచితంగా ఇవ్వనున్న మూడు సిలిండర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ప్రభుత్వం సమర్థంగా అమలు



చేస్తుందని కలెక్టర్ చెప్పారు. ఏటా మూడు సిలిండర్లను లబ్ధిదారులకు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. మూడు నెలలకు ఒకటి చొప్పున ఉచితంగా ఇచ్చే సిలిండర్ ఖరీదు రూ.820లు కాగా, ఏడాదికి రూ.2,475లు చొప్పున ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రేషన్ కార్డుదారులందరికీ ఆధార్ కార్డు అనుసంధానం చేసి అమలు చేస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో 3.53 లక్షల

మిగతా 3లో

## సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేశ సమైక్యతకు, సమగ్రతకు పాటుపడిన వారిలో అగ్రగణ్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్. భారతదేశ ఏకీకరణలో ఆయన అద్భుతమైన పాత్రను పోషించారు. ఉక్కుమనిషిగా సంస్థానాలను విలీనపరచడంలో ఆయన ప్రతిభ అద్వితీయమైనది. స్వాతంత్ర్య సమరంలోని అన్ని ఘట్టాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. పటేల్ 149వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వ ర్యంలో పటేల్ నగర్‌లో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఫోరమ్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, జో బాబు, శంకరరావు,సాయి, ప్రమోద్,అభిలాష్, గోపి, ఆదిత్య పాల్గొన్నారు.

## రథాశ్రీను ఆశీర్వదించిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ కాపు కళ్యాణ మండపం లో జరిగిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు మనుమరాలు, గోరంట్ల శ్రీనివాసరావు శివ సౌజన్యల కుమార్తె చిరంజీవి రాథాశ్రీ పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. వేడుకలలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, జాయింట్ సెక్రటరీ అశోధి రామ కృష్ణ రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు సహా మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి రాదాశ్రీ ని ఆశీర్వదించారు.

## సూర్యలంక సముద్ర తీర ప్రాంతాన్ని శుభ్రం చేపించిన కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి అడవి పంచాయితీ సూర్యలంక తీర ప్రాంతం కార్తీక మాసం సందర్భంగా పవిత్ర పుణ్య స్నానాలను ఆచరించడానికి సముద్ర తీరమునకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్యం నిర్వహించుటకు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్తీక మాసం నెల రోజులు తీర ప్రాంతము నందు పారి శుద్యం విష యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్ కరుణ, డి.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నా రు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు 'అక్షర'



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నూతక్కి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల లో నిర్వహించిన అండర్ 14 వాలీబాల్ ఎంపికలలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని మోర్ల అక్షర ఎంపిక అయినదని పాఠశాల ప్రధానోపా ధ్యా యులు కె శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 9,10,11వ తేదిలలో విజయనగరం లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల కు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు మోర్ల అక్షర ప్రాతి నిధ్యం వహించనున్న దన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు వేపూరి చలమయ్య,కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు విద్యా ర్థిని మోర్ల అక్షర ను,వ్యా యామ ఉపాధ్యాయులు జి.వీ.యస్ యస్.నాగేశ్వర రావులను అభినందించారు.

# ప్రజల జీవితాలలో వెలుగు నిమ్మటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపటమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని నడింపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దీపం 2.0 పథకాన్ని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని ప్రజలకు అందించటం చాలా సంతోషమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పాలకులు రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ప్రజల హృదయాలు గెలుచుకుంటున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామ కృష్ణ, నిజాపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎం ఆర్ కే మూర్తి, పంతాని మురళీ, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు, దూళ్ళ సురేష్, పులి కొండలరావు, గోగునేని వస్తుందా, కొలకాళ్ళ రవి కిరణ్, కొడాలి జీవన్, గ్రామ సర్పం చ్ ఎమినేని సుబ్బారావు, కొడాలి తలపసయి, తహసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఈవో పి ఆర్ డి శ్రీనివాస్, సి ఎస్ డి టి ఓంకార్, పంచాయతీ కార్యదర్శి నాగమల్లేశ్వరి, గ్రామ ప్రజ లు జనసేన బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో క్యాండిల్ బ్యాక్




బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బుధవారం బాపట్ల పట్టణంలో అమరుల సంస్మరణార్థం పోలీస్ అధికారులు సిబ్బంది పట్టణ ప్రజలు విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ జెండా ఊపి ర్యాలీని పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు. అడిషనల్ ఎస్పీ, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ ఆర్ డీఎస్పీ చంద్రమోహన్, పట్టణ సీఐ మహమ్మద్ జానీ, రూరల్ సీఐ హరికృష్ణ, ఆర్ఐ లు మౌలుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి లు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు క్యాండిల్ లతో బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అమరవీరులకు జోహార్లు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ ఆర్ డీఎస్పీ చంద్రమోహన్, పట్టణ సీఐ మహమ్మద్ జానీ, రూరల్ సీఐ హరికృష్ణ, ఆర్ఐ లు మౌలిఉద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఎస్సైలు, రూరల్ ఎస్సై, ఏ ఆర్ ఎస్ ఐ లు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వహించిన జిల్లా పోలీస్




బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 2 కిలోమీటర్ల వరకు జరిగిన జాతీయ సమైక్యత పరుగులో పోలీస్ అధికారులు, సిబ్బంది,పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పాత బస్టాండ్ సెంటర్, గడియార స్థంభం సెంటర్, అంబేద్కర్ సర్కిల్, రథం బజార్, భావన్నారాయణ స్వామి గుడి మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ వరకు జాతీయ సమైక్యత పరుగు నిర్వహించడం జరిగింది. అనంతరం అడిషనల్ ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ.ఆర్ డీఎస్పీ చంద్రమోహన్, పట్టణ సీఐ మహమ్మద్ జానీ, రూరల్ సిఐ గంగాధర్, రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, ఆర్ఐ లు మౌలుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగింటి ఆడపడుచులకు ఉచిత గ్యాస్ పథకానికి శ్రీకారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలుగింటి ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ మొదటి తేదీన సిలిండర్ లను పంపిణీ చేయటం జరిగిందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ తెలియజేశారు.శుక్రవారం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలవల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యే క శ్రద్ధ తీసుకుంటుంది అన్నారు.రాష్ట్ర పునఃనిర్మాణ దిశగా అడుగులు వేస్తూ మరోప్రక్క ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు,ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి రెండూ రెండుకళ్ళుగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని అనూరాధ పిలుపు నిచ్చారు.

# ఫుడ్ టెక్నాలజీ కోర్సులో అపార ఉపాధి అవకాశాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం,డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు దీక్షారంభం కార్యక్రమంలో భాగంగా కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ , హెడ్ డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ చే శుక్రవారము మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫుడ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్ అంటే ఏమిటి అని చాలా క్షుణ్ణంగా తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాల కోర్స్ లో భాగంగా విద్యార్థులకు అనుభవంతో కూడిన అభ్యాస కార్యక్రమాలు, పారిశ్రామిక పర్యటనలు, 5000 నుండి 15000 వరకు స్టైఫండ్‌తో పారిశ్రామిక శిక్షణ. కోర్స్ ముగిశాక అనేక రకమైన ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓ. ఏ. ఎం. డాక్టర్ యన్. వినోద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక హారతి అందుకున్న పోలేరమ్మ తల్లి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని పోలేరమ్మ తల్లి గుడిలో విశ్వహిందూ పరిషత్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా భక్తులతో కలిసి 108 ప్రదక్షణాలు చేసి సామూహిక హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ సభ్యులు పట్టణ ప్రాంత మహిళలు పాల్గొన్నారు.

## దీపావళికి మొక్కలు పంచిన నామన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉసిరి, తులసి మొక్కలను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు దాదా, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ జిడుగు మాధురి,కె ఆర్ కె నాయుడు, పానకాలరావు, గంట నాగమల్లేశ్వరరావు, సిగిరిశెట్టి సంజయ్, కొక్కిరాల రాజేంద్ర, కరిముల్లా,షేక్ మున్నా, ఆరుమళ్ళ సుజిత్, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## బాపట్ల ది ప్రముఖపాత్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అవతరణలో బాపట్ల ఆద్వితీయమైన పాత్రను పోషించింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదన కు బాపట్లలోనే బీజం పడింది. తెలుగువారి సమైక్యతా రాగాన్ని బాపట్ల ఆలపించింది. తెలుగు వారి అస్తిత్వానికి పునాదిగా నిలిచింది. ఆంధ్రోద్యమానికి ఆయువు పట్టుగ భాసిల్లింది. అనేక మంది బాపట్ల కవులు తెలుగువారిని జాగృతం చేశారు. తెలుగు వారి ఘనతను ప్రజలకు చాటి చెప్పారు. ఆంధ్రాభి మానాన్ని వెల్లువలా ప్రవహింపజేశారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అంటూ భుజం తట్టారు. చివరకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణంతో ఆంధ్రరాష్ట్రం సిద్ధించింది.68వ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్ లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డీ ఇ వో జి. వెంకటేశ్వర్లు,ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, ఎస్ ఎం జి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# పేదల ఆనందమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** చేసి లబ్ధిదారులకు రుణాలు ఇస్తామన్నారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీల ద్వారా దీపం-2.0 పథకం కింద లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ పథకం క్రింద లబ్ధిపొందడానికి 6,70,571 మంది రేషన్ కార్డుదారులను అర్హులుగా గుర్తించినట్లు చెప్పారు. ఒంగోలును అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే జనార్ధన్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లపై రాయితీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు పొందలేని వారిని గుర్తించి జనవరిలో వారికి కూడా అందిస్తామన్నారు. త్వరలోనే పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించి ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. ఒంగోలు నగరంలో ప్రతి రోజూ మంచి నీటి సరఫరాకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా పేదల కుటుంబాలలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి వెలుగులు నింపిందన్నారు.

సంక్షేమ పథకాల ద్వారా పేదల కుటుంబాలలో రాష్ట్ర ప్రభుత్వం సంతోషం నింపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బి.జె.పి. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ యోగయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను తీసుకువెళ్లే ఆటోల ర్యాలీకి వీరు జెండా ఊపారు.

# ప్రతిష్టాత్మకంగా దీపం-2 పథకం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి** కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. దీపం-2 పథకం కింద ఏటా రూ.87 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. రానున్న ఐదేళ్లలో ఉచిత సిలిండర్ల పథకానికి జిల్లాలోని లబ్ధిదారులకు రూ.437 కోట్లు నిధులను ఖర్చు చేస్తుందన్నారు. ఇలా రాష్ట్రంలోని కుటుంబాలకు రూ.13వేల కోట్లు నిధులు ఈ పథకానికి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి దీపం-2 పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలులోకి తెచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగిస్తుందని, ప్రతి సమస్య పరిష్కరించే దిశగా ప్రయాణం సాగిస్తుందన్నారు. ఎన్డీఏ పాలనలో రాబోయే రోజులన్ని సుభిక్షంగా ఉంటాయని, మరింత మంచి జరుగుతుందన్నారు. ప్రజలకు మేలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందన్నారు. ఎన్నికల ముందు ఈపురుపాలెం రహదారి అధ్వానంగా ఉండగా అధికారంలోకి రాగానే రహదారి నిర్మించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. గుంతల రహదారులతో ప్రమాదాలు జరగడం, ప్రజల ప్రాణాలు కోల్పోతున్న విషయాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. తక్షణమే రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈపురుపాలెం గ్రామంలో ఒక ఇంట్లో మూడు కుటుంబాలు జీవనం సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఎనిమిది మందికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6.37 లక్షల నగదును చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన జిల్లా పౌరసరఫరాల అధికారి విలయమ్స్ అన్నారు. హామీ ఇచ్చిన వెంటనే పథకాన్ని అమలులోకి తీసుకురావడం సంతోషదాయకం అన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీలోనూ ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరిస్తుందన్నారు. లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు, తహసిల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు ఉమామహేశ్వరరావు, డాక్టర్ సజ్జ హేమలత, చంద్రమౌళి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు తదితరులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఒక వరమని టిడిపి మండల అధ్యక్షుడు మద్దిని హరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రసన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా కూటమి

**మొదటి పేజీ తరువాయి** ముందురోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2.87 లక్షల మందికి 122.21 కోట్ల పింఛన్ కింద ఇస్తున్నట్లు తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 42,800 మందికి 18.09 కోట్లు, కారుమంచి గ్రామంలో 634 మందికి 26.21 లక్షలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు తెలియజేశారు. ఈ గ్రామంలో మొత్తం 1,357 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, టంగుటూరు మండలంలో 20,457 కనెక్షన్లు, నియోజకవర్గంలో 81వేల కనెక్షన్లు ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 1.48 కోట్ల మంది గ్యాస్ కనెక్షన్లు కలిగివున్నారన్నారు. ఈ పథకం కింద ఎల్పీజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని మంత్రి తెలిపారు. అర్హత వున్న ప్రతి లబ్దిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల తెలిపారు. గుంతలు లేని రోడ్లు అనే కార్యక్రమాన్ని రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని, దీనికి గాను 800 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సొంత వాహనం కలిగిన ప్రతి ఒక్కరికి తమ సొంత గృహ నిర్మాణ



అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇవ్వడం జరుగుతుందని, సొంతవాహనం లేని వారికి ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకు ఉచిత ఇసుకను సరఫరా చేయస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు రానున్న రోజుల్లో సొంత భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే గ్రామంలోని క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తొలుత మంత్రి స్వామి గ్రామంలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ దేవసేనకుమారి, సర్పంచ్ మన్నం శ్రీనివాసులు, మండల స్థాయి నాయకులు ప్రభాకర్, విజయకుమార్, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎంపిక

చీమకుర్తి, మేజరన్యూస్: సిపిఐ(ఎం) చీమకుర్తి మండల 7వ మహాసభలు పంగులూరు కృష్ణయ్య భవనంలో జరిగినవి. ఈ సందర్భంగా 12 మంది తో నూతన కమిటీ, ఐదు మందితో కార్యదర్శి వర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**మండల కమిటీ సభ్యులు**

పల్లాపల్లి ఆంజనేయులు (మండల కార్యదర్శి) పూసపాటి వెంకట్రావు (కార్యదర్శి వర్గ సభ్యులు), కిష్టిపాటి చిన్నపరెడ్డి, బెజవాడ శ్రీనివాసరావు, తొట్టెంపూడి రామారావు, పొత్తూరి సురేష్ (కమిటీ సభ్యులు)శీలం ఆదినారాయణ, బొడ్డు ఓబులేసు, కుమ్మిత శ్రీనివాసరెడ్డి, చిట్యాల కొండయ్య, పి.పద్మ, నుగ్గు శ్రీను..

**మండల మహాసభలో తీర్మానాలు..**

రైతుల పంటలు అన్నింటికీ గిట్టుబాటు ధరలు కల్పించాలి. సాగు నీరు ఇవ్వాలి

తెగిన కారుమంచి కాలువ కట్ట దగ్గర రివిట్మెంట్ వాల్ నిర్మించి, పూర్తి సామర్థ్యంతో నీరు వదలాలి

చీమకుర్తి -కే.వి పాలెం మధ్య ఎన్ఎస్పీ కాలువపై వంతెన నిర్మించాలి.

గ్రానైట్ స్లాబ్‌లు అక్రమ రవాణా అరకట్టి, చిన్న పరిశ్రమలను కాపాడాలి.

గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు నివారించి, కార్మిక చట్టాలు అమలు చేయాలి.

చీమకుర్తి ప్రభుత్వ ఆసుపత్రులలో (PHC, CHC) అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయాలి. అన్ని టెస్టులు చేయాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలి.

చీమకుర్తి పట్టణంలో ఆస్తి విలువ ఆధారంగా పన్నుల పెంపు రద్దు చేయాలి. శివారు కాలనీల వరకు పైపులైన్లు వేసి మంచినీరు సరఫరా చేయాలి.

మద్యాన్ని నియంత్రించి, మహిళలపై దాడులు, హింస, అత్యాచారాలను అరికట్టాలి

దళితులపై దాడులను అరికట్టాలి

ఉపాధి హామీ చట్టాన్ని దారి మల్లకుండా కాపాడుకోడాలి

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

చేతి వృత్తుదారులకు వృత్తి రక్షణ, సంక్షేమం కల్పించాల

ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేయాలని. తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు



అద్దంకి మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు అద్దంకిలో శుక్రవారం ఘనంగా జరిగాయి.అద్దంకి మండల ఆర్యవైశ్య సంఘం, పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డులోని శ్రీపొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఇక్కడకు వచ్చిన ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరకొండ దేవస్థానం మాజీ అధ్యక్షులు కోట శ్రీనివాస్‌కుమార్, మండల ఆర్య వైశ్యసంఘ అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరావు, పోకూరి శ్రీనివాసరావు, గోపు శ్రీనివాసరావు, కురిచేటి వెంకటసుబ్బారావు, పబ్బిశెట్టి శేషరావు, మాజేటి సత్యం, ఉడతా సురేష్, తమ్మన శ్రీని వాసరావు, అద్దేపల్లి అశోక్‌కుమార్, మద్ది లక్షణ, నాగసూరి హరికృష్ణ, కొత్తమాస్ పూర్ణ, మామిడి రాంబాబు, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కార్తీకమాసానికి ముస్తాబైన శివాలయాలు

సంతమాగులూరు మేజర్ న్యూస్: నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని శైవాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. మండలంలోని సంతమాగులూరు కొప్పరు వెల్లలచెరువు ఏల్చూరు గ్రామాలలోని శివాలయాలు మరియు కుందుర్తిలోని శివాలయాన్ని గ్రామస్తులు విద్యుత్ అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం గురువారం స్థానిక రోటరీ కార్యాలయంలో జరిగింది. మాజీ భారత ఉప ప్రధాని ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీయే పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీలో సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం తొలివిడతగా గిద్దలూరు పట్టణం, క్లబ్ రోడ్డులో గల శ్రీరామ్ భారత్ గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ గారు నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికల వేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని, ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటైన ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అన్నారు. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు గారు 'దీపం' పథకం ప్రవేశ పెట్టి 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారన్నారు. మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలైన దీపావళి వెలుగులు నింపబోతున్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకం అమల్లోకి వచ్చిందని, ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్‌ను పూర్తి ఉచితంగా పొందవచ్చునన్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లోనే డి.బి.టి. ద్వారా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా నగదు జమ అవుతుందన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల తాహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటదాసు, ఇంచార్జ్ ఎంపీడీఓ చెన్నారావు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అధిక వర్షాల కారణంగా బుడమేరు పొంగి విజయవాడ నగరం అల్లా కొల్లలమై అవస్థలు పడుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్లు పంచాయితీల నుండి కార్మికులు వెళ్లి వరద తగ్గిన అనంతరం బురదను ఇళ్లను వాహనాలను అన్నీ కూడా సాధారణ స్థితికి వచ్చేంతవరకు కష్టపడి పనిచేసి తిరిగి ఎవరి స్థానాల్లో వారు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు అనంతరం ప్రతి నియోజకవర్గంలో మున్సిపల్ కార్మికులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా సన్మానాలు చేసి ప్రశంసా పత్రాలు అందించారు ఆ క్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ నగరంలో తను కూడా సేవలందించిన సమయంలో కార్మికుల కష్టాలను కళ్లారా చూసిన శాసనసభ్యుడు సన్మాన గ్రహీతలు అయినా పారిశుద్ధ కార్మికులకు ఎవరైతే బాపట్ల మున్సిపాలిటీ నుండి వెళ్లి సేవలందించిన 90 మందికి ప్రతి ఒక్కరికి 5000 చొప్పున తన సొంత నిధులు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పారిశుద్ధ కార్మికుడు చేసే సేవలో ఒకరికి చెయ్యి దెబ్బ తగలగా వారికి కూడా 25000 ఇస్తానని మాట ఇచ్చారు. మాట ఇచ్చి రెండు నెలలవుతున్న నెరవేర్చలేదని కార్మికులు ఆవేదనకు గురైన మాట వాస్తవం దసరాకు ఇస్తారేమో అనుకున్నారు వారి అంచనాలను తారుమారు చేసి చీకటిని పారద్రోలి వెలుగు నిచ్చే పండగ అయినా దీపావళికి ఎవరూ ఊహించని విధంగా తను ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నాడు బాపట్ల శాసనసభ్యుడు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికుల గుండెల్లో కొలువైనాడు నరేంద్ర వర్మ రాజు. చాలీ చాలని జీతాలతో జీవితాలు గడుపుతున్న ఆరిశుద్ధ కార్మికులకు ఈ దీపావళికి నరేంద్ర వర్మ అందించిన ఆర్థిక సాయం వారి మోహాల్లో చిచ్చుబుడ్డి లాగా పువ్వుల వెలుగు అందించింది.

# పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే బీఎన్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలం సీతరామాపురం గ్రామం కోస్టాల్ సెంటర్‌లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ దారులకి 4000 వేల రూపాయలు అందచేసి అనంతరం మండల నాయకులతో టీడీపీ సభ్యత్వాలపై సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ సర్పంచ్ మండవ శివనందరావు, డిఆర్డిపిడి వసుంధర, యంపిడిఓ జ్యోతి, గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రెళ్ల హరికుమార్, క్లస్టర్ ఇంచార్జిలు దేవబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్, యూనిట్ ఇంచార్జ్ మండవ గోపి చంద్, ముళ్లూరి మురళి, దాసరి రమేష్, దోప్పా శేషయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షులు అనిల్, గోరంట్ల చిరంజీవి, చుండూరి రఘురామ్, కడియాల రఘు, చింతల శ్రీనివాసరావు, కొండ్రగుంట రమేష్, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెం, జొన్నతాళి క్రాస్ రోడ్ల వద్ద అండర్ పాస్‌లు నిర్మాణం



మార్టూరు, మేజర్‌న్యూస్: 16వ నంబరు జాతీయ రహదారిపై రాజుపాలెం క్రాస్ రోడ్డు, జొన్న తాళి క్రాస్ రోడ్ వద్ద అండర్ పాస్‌లు ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ఆయా గ్రామాల ప్రజల పక్షాన మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఏలూరి కృషితో నేషనల్హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఎఐ) నిధులు మంజూరుచేసిందన్నారు. ఈ రెండు క్రాస్ రోడ్లుల వద్ద అండరుపాస్ నిర్మాణానికి రూ.5.66.58,69,249 నిధులు మంజూరు చేశారని తెలిపారు. విజయవాడ నుంచి ఒంగోలు మధ్య జాతీయ రహదారిపై మార్టూరు మండల పరిధిలో అండర్ పాస్ లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని ఎమ్మెల్యే ఏలూరి తర్వాత నేషనల్ హైవే అథారిటీస్ అండర్ పాసులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. రాజుపాలెం క్రాస్ రోడ్డు వద్ద పెద్ద అండర్పాస్ (వీయూపీ), జొన్నతాళి క్రాస్ రోడ్డు వద్ద మినీ అండరుపాస్ (ఎల్వీయూపీ) ఏర్పాటు జరుగుతుందన్నారు. వాటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారని తెలిపారు. అలాగే చిన్నపాటి వర్షాలకు మార్టూరు, కొనంకి, ప్రధాన కూడలి హైవే వద్ద వర్షపు నీరు భారీగా నిలుస్తుందని ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలూరి హైవే అథారిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. ఈ విషయమై హైవే ఆథారిటి అధికారులు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, మార్టూరు నగర అధ్యక్షుడు కామినేని జనార్దన్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రజాక్, సింగయ్య, కాకోలు వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మహిళలు ఆర్థిక స్వావలంబనకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. అమృతలూరు మండలం ఇంటూరు శుక్రవారంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ లను అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది ఆనాడు టీడీపీ ప్రభుత్వమేననిదీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌తో పాటు సిలిండర్ అందచేసారని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలకు రాష్ట్రం ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు పింఛన్ల పంపిణీ,ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి,తాహసిల్దార్ కూచిపూడి నెహ్రూబాబు, ఎంపీడీవో మారుతి శేషమాంబ,తెలుగుదేశం పార్టీ నాయకులు శరణుశేషగిరి,కొత్తపల్లి రవీంద్రబాబు, కొసరాజు దేవకుమార్ బూరగడ్డ శామ్యూల్,బూరగడ్డ ఆనంద్, పాములపాటి సుబ్బారావు, మ్యాథ్యూస్,ఇంటూరు మాణిక్యరావు లతోపాటు టీడీపీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజికి శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించబడిన డాక్టర్ నూకసాని బాలాజిని శుక్రవారం గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మెర్రి పిచ్చయ్య ఒంగోలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో, దుశ్శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ కుమార్ పేర్కొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంత్ బాబు, కామని విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తున్నామని త్వరలో మిగిలిన వాటిని కూడా అమలుపరుస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకున్న అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ డీవో దేవసేన కుమారి, మండల తహసిల్దార్ ఆంజనేయులు, పార్టీ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళ నాయకురాలు తోకల భారతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దీపం పథకం క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమం అమలు చేయగల సమర్థుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నేత శివప్రసాద్ చెప్పారు. శుక్రవారం మండలంలోని అడవుల దీవి గ్రామంలో దీపం 2.0 పథకం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా శివప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉన్న ఏ తల్లి కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తూ ఇబ్బంది పడకూడదని నిరుపేదల ఇంటి దీపపు వెలుగులు నింపటానికి దీపం పథకం అమలు చేసి పేద మహిళలందరికీ ఉచితంగా అందించార న్నారు. అలాగే సూపర్ సిక్స్ హామీల లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి మూడు అని చెప్పిన ప్రకారం హామీ అమలు చేస్తున్నారని రాష్ట్రం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రేపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా మంత్రి అనగాని అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అర్హులకు గ్యాస్‌సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి పంతా నీ మురళీధర్ రావు, తాసిల్దార్ షాకీర్ పాషా, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, జడ్పీ టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, జనసేన నాయకుడు మత్తి భాస్కర రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఓగిపో యిన వెంకట్ యాదవ్, నిజాంపట్నం సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, స్థానిక సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, ఎం పీటీసీ రాజేష్ ఖన్నా, నాయకులు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 19 వార్డు నుండి 27 వార్డు వరకు ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల పట్టణ యువ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. యువ మోర్చా అధ్యక్షుడు నాలం నరేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం రూ. ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులు భరించేలా బిజెపి కీలక నిర్ణయం తీసుకుందని, ఆయుష్మాన్ భారత్ ద్వారా సుమారు నాలుగు కోట్ల మంది పేదలు లబ్ధి పొందారున్నారు. 70 ఏళ్లకు పైబడిన వారిని ఆయుష్మాన్ భారత్ లో చేరుస్తామని ప్రధాని తెలియజేశారన్నారు. గత ప్రభుత్వాలు ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టలేదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి. రాము, సుజిత్, విజయ్, బాలాజీ, మోహన్, వీర్రాజు, రామయ్య, సుభాష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభం అయింది. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల ముఖంలో నవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు పెంచినట్లు ఆ మొత్తాన్ని ఏక కాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకున్నారన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, పాలపర్తి రమణయ్య, అబ్బారెడ్డి రాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు మంచి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదలకు సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని మండల టీడీపీ యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు గత వైసీపీ ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను రూ.3000 నుంచి ఒకేసారి రూ.4000లకు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ అన్నారు. ఎమ్‌పిడిఓ సుందర్ర రామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దనే పెన్షన్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల హామీలలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ పెంచి అందజేసిన ఘనత ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే చెందుతుందని గ్రామ సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు.కర్లపాలెం పంచాయతీ ఎం వి రాజుపాలెంలో ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష లు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మీ సేవలు చిరస్మరణీయం: ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను కొనియాడారు. అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐలను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు:**

1. బాపట్ల హెడ్ క్వార్టర్ నందు ఎస్సైగా విధులు నిర్వహి స్తున్న బి.వెంకటేశ్వర్లు అక్టోబర్ 31న గురువారం పదవీ విర మణ పొందినారు.1990 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సుమారు 34 సంవ త్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించినారు. వీరి సర్వీస్ లో 35 రివార్డులు ఒక అవార్డు ఉన్నది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు.
2. బాపట్ల హెడ్ క్వార్టర్ లో ఏస్.బి విభాగం నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.మాణిక్యరావు అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందినారు. 1983 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశి ంచారు. సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించినారు. వీరి సర్వీస్ లో 30 రివార్డులు 2 అవార్డు పొందినారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని శుక్రవారం వివిధ పాఠశాలల ను సందర్శించి రికార్డులను పరిశీలించిన ఎంఈఓలు శోభా చంద్, శేష గోపాలం, అడవుల దీవి వీరం కి పాలెం ఎంపీపీ ఎస్ పల్లెపాలెం, గుణంతిప్ప, పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మరియు కొత్తపాలెం రెసిడెన్సు బాలికల పాఠశాలలో అపార్ పెండింగ్ ఎక్కువగా ఉండటంతో దగ్గరుండి అపార్ ను అప్డేట్ చేస్తు న్న మండల విద్యాశాఖ అధికారులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మీ తల్లి దండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలు మీరు క్రమశి క్షణతో చదివి మంచి ఉద్యోగం సంపాదించిన లాడే మీ తల్లిదం డ్రుల కళ్ళల్లో ఆనందాలు చూడగలుగుతారని ఆయ న చెప్పారు. మరియు సమయ పాలన పాటించి అంకిత భావం తో విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతకు ముందు అడవుల దేవి సచివాలయ పరిధిలోని సిబ్బందితో కలిసి వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు.

# జస్టిస్ లక్ష్మణరావు మృతికి ఆలపాడు గ్రామస్తుల సంతాపం



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: న్యాయ వ్యవస్థకు వన్నెతెచ్చిన మహెూన్నతుడు జస్టిస్ అంబటి లక్ష్మణరావు అని ప్రముఖ న్యాయవాది పొన్నం విజయ్ కుమార్,దళిత నాయకులు చేబ్రోలు బోడియ్యలు కొనియాడారు.హైకోర్టు న్యాయమూర్తి అంబటి లక్ష్మణరావు సంతాప సభ శుక్రవారం చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో జరిగింది.జస్టిస్ అంబటి లక్ష్మణరావు అత్తవారి గ్రామమైన ఆలపాడుకు ఆయనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని వక్తలు పేర్కొన్నారు. ఆయన న్యాయవాదిగా,హైకోర్టు న్యాయమూర్తిగా ప్రజలకు అందించిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా, అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా పనిచేశారన్నారు.మన పక్క గ్రామమైన వెల్లలూరుకు చెందిన జస్టిస్ లక్ష్మణరావు చీఫ్ జస్టిస్‌గా రిటైర్డ్ అనంతరం ఎన్నికల సంఘ ంలో నిఘానేత్రం ప్రతినిధి గాను,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గాను పనిచేశారన్నారు. తన స్వగ్రామమైన వెల్లలూరులో 15 ఏళ్ల పాటు మద్యం షాపు లేకుండా పూర్తిగా మద్యనిషేధం వైపు ప్రజలను మార్పు చేశారన్నారు. అదేవిధంగా హైవే రోడ్ల పక్కన బార్ల ఏర్పాటు చేయకూడదని నిబంధన జస్టిస్ లక్ష్మణరావు సూచించినవేనన్నారు.కార్యక్రమంలో జస్టిస్ లక్ష్మణ రావు తనయుడు అంబటి రాంపాపారావు, చక్రాయపాలెం మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు,తన్నీరు సీతారామయ్య, చాపల సాంబశివరావు, తన్నీరు సాంబులు, గ్రామస్తులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

# కిట్స్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగ తెలుగు తల్లి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్నామనే భావనతో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిమాండ్‌కు బీజం పడిందని, ఈ క్రమంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగ నాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రం గస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మేరుగ నాగార్జున భాధితులు ముందుకు రావాలి



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు నియోజక వర్గ గత వైసీపీ ఎమ్మెల్యే,మాజీమంత్రి వర్యులు మేరుగ నాగార్జున వేమూరు నియో కవర్గాన్ని అట్టడుగు స్థాయికి తొక్కటమే కాకుండా, ఉద్యోగాలు ఇ ప్పిస్తామని కొంత మంది దగ్గిరనుం డి లక్షలరూపాయలు వసూలు చేశారని జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పేర్కొ న్నారు. గత ప్రభుత్వ హయాములో సహజ వనరులు అయిన ఇసుక, మట్టిని దారుణంగా అమ్ముకోవ టమే కాకుం డా,ఇటుక బట్టీల దగ్గర నుండి కూడా నెలనెలా డబ్బులు వసూలు చేసి వందల కోట్ల రూపాయలు వసూలు చేసి హైదరాబాద్, బెంగుళూరులలో అనేక ఆస్తులు కూడ బెట్టారని,సిట్ అధికారులతో దర్యాప్తు జరిపించాలని ఇక్కుర్తి శ్రీనివాసరావు కోరారు. గత ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా వేయని నియోజ కవర్గం ఏదైనా ఉందంటే అది వేమూరు మాత్రమే నని చెప్పారు. మరో వైసిపి నేత కారుమూరు వెంకటరెడ్డి కూడా చాల మందికి ఎంబిబిఎస్ సీట్లు ఇప్పిస్తామని వారి వద్ద నుండికోట్లు వసూలు చేశారని వీరిపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వారి బాదితులు ఎవరైనా ఉంటే కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని వారు బయటకు వచ్చి పిర్యాదు చేయాలని జనసేన నాయకులు శ్రీనివాసరావు అన్నాను.

## పెరిదేపిలో పింఛన్లు పంపిణీ



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెరిదేపి గ్రామంలో శుక్రవారం ఉదయం ఆరు గంటలకి ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు పించన్ పంపిణీ చేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గత ప్రభుత్వం కన్న ఈ ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలోను ఎన్నికల హామీలను అమలు చేయడంలోను టిడిపితోనే సాధ్యమని లబ్దిదారులు అంటున్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకంలోని దీపావళి కానుక మహిళల సేవలో దీపం 2 ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల శ్రీఉదయ్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కాపురం ఎమ్మార్వో చిరంజీవి, ఎండిఓ శ్రీనివాసులు గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

## డిఇఓ కిరణ్ కుమార్‌కి శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లాకు ఇటీవల నూతన జిల్లా విద్యాశాఖాధికా రిగా బాధ్యతలు చేపట్టిన ఏ.కిరణ్ కుమార్‌ని ప్రకాశం జిల్లా హిందీ టీచర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హిందీ టీచర్స్ యూనియన్ పక్షాన శుభాకాంక్షలు తెలిపి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీతైన ప్రసిద్ధ హిందీ కవి రామ్ధారి సింహ్ దినకర్ చిత్రపటాన్ని బహుకరించారు. జిల్లా విద్యాశాఖాధికారి, హిందీ యూనియన్ నాయకులతో హిందీ సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులు ఏ అంశాలు చదివితే సులువుగా పాస్ అవుతారనే విషయాలపై చర్చిం చారు. తరగతి గదిలో పూర్తి హిందీ వాతావరణం ఉండాలని, విద్యార్థులల్లో హిందీ పట్ల అభిరుచిని పెంచాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను విడుదల చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.ఎం.ఖాన్, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య, జిల్లా అధ్యక్షు లు సుభాని, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, కనిగిరి డివిజన్ అధ్యక్షు లు రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి హుస్సేన్, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆవులమందలో దైవజనుల నూతన కమిటీ ఏర్పాటు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవుల మంద గ్రామంలో శుక్ర వారం నూతనంగా దైవజ నులు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి రీజియన్ పాస్టర్స్ ఫెలోసఫర్ అధ్యక్షులు కృపానందం కురిచేడు మండలంలో దైవజనులుగా పనిచేస్తున్న వారందరూ ఐక్యంగా ఒక నూతన కమిటీ ఏర్పాటు అవడం మంచి శుభ సూచకమని అప్పుడే మనం ప్రజలకు ఏసుప్రభు చూపించిన మంచి బోధనలను వినిపించగల మని మండలం ఆవుల మంద గ్రామ బాప్టిస్ట్ చర్చిలో బిషప్ రెవ.ముక్తిపుడి కిరణ్ బాబు సారథ్యంలో జరిగిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ కమిటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. అలాగే దర్శి రీజియన్ పాస్టర్స్ కార్యదర్శి ఎం.ఏసన్న మాట్లాడుతూ యూనియన్ అంటే సభ్యులందరూ సమానమైన గౌరవ హక్కులను కలిగి ఉంటారని దీని అర్థం చేసుకొని సభ్యులు తమ తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని సమాజంలో యూనియన్ గొప్పతనాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ నియమాకం చేశారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండల యుపిఎఫ్ నూతన అధ్యక్షు లుగా సీనియర్ దైవజనులు రెవ.జడి లాజరస్, గౌరవ అధ్యక్షులుగా బిషప్ ఎం.కిరణ్ బాబు, ట్రెజరర్‌గా ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా జి.వెంకట్రావు చీఫ్ అడ్వైజర్స్‌గా ఫాదర్ రాయన్న, జె.రవికుమార్, ఎం.స్టాలిన్ పాల్, కే.షాలెం రాజ్, ఎం.తిమోతి, కె.కిరణ్, కార్యవర్గ సభ్యులుగా వై హనోక్, బి.జేమ్స్, సిహెచ్ లక్ష్మయ్య, బి.త్రిపురయ్య, తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో దరిశి రీజియన్ నాయకులు ఆర్.డేవిడ్, జి.రాజారత్నం, జి.నిమ్మేష్, వై.ఆశీర్వాదం, పి.ప్రభాకర్, జెకె రావ్, కే.గురవయ్య, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని దుశ్శాలువాలతో సన్మానించారు.

## గేవా ఉద్యోగుల సభను జయప్రదం చేయండి



మార్టూరు, మేజర్‌న్యూస్: గౌడ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్రిపురాంతకం లో నవంబర్ నెల 3వ తేదీ ఆదివారం జరిగే వనభోజన కార్యక్రమం, ఉద్యోగుల సభను జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా గేవా అధ్యక్షులు తాతా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, టెర్రజర్ జూపల్లి వెంకట్రావు కోరారు. గురువారం సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షతన కోలలపూడిలో సమావేశం జరిగింది. ఉద్యోగుల అందరూ పార్టీలకు అతీతంగా సేవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. త్రిపురాంతకంలో జరిగే సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సినీ నటులు సుమన్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు యడవల్లి గణేష్, తాతా నాగార్జున, జల్లెడ గణేష్, దాసరి నవీన్, ఉప్పాల శివ శంకర్, నరేంద్ర, గోపి, శంకర్, రవీంద్ర, మోహిని, వాణిశ్రీ గ్రామస్తులు సురగాని గంగారావు, సుధాకర్, కోటేశ్వరరావు, అబ్బయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో దీపావళి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: చెడుపై మంచికి విజయాన్ని అందించి ప్రజలకు వెలుగులు కాంతులు నింపే దీపావళి పండుగను గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం సహా గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని ఆయా గ్రామాల్లో దేవస్థానంల వద్దకు వెళ్లి ప్రజలు పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన, మండలకేంద్రంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం మరియు వి.ఆర్.నగర్ శ్రీరాచూరిపెద్దమ్మతల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు శ్రీ కృష్ణశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీపావళి అమావాస్య సందర్భంగా ప్రజలు ఇంటిలో ప్రత్యేక పూజలుచేసి ఇండ్లవద్ద రంగురంగుల ముగ్గులు అలంకరించి ప్రత్యేక దీపాలు వెలిగించి అనంతరం పిల్లలు పెద్దలు ఆనందంగా టపాకాయలు కాల్చి అత్యంత వైభవంగా దీపావళి వేడుకలు నిర్వహించారు.

## తొలిరోజు 93.3 శాతం పైగా పింఛన్లు పంపిణీ

### మూడున్నర గంట పాటు సర్వర్ మొరాయింపు



అద్దంకి మేజర్‌న్యూస్: సామాజిక పింఛన్ల పంపిణీలో తొలిరోజు సాయంత్రం 6 సమయా నికి 93.3 శాతం పంపిణీ చేయడం జరిగింది. ఫించన్ పంపిణీలో మూడున్నర గంట పాటు సర్వర్ మొరాయించింది. దీంతో ఆటు అధికారులు, ఇటు లబ్దిదారులు గాభరా పడ్డారు. పింఛన్ పంపిణీకి నిధులు సమకూర్చినప్పటికీ సాంకేతిక సమస్య కారణంగా పంపిణీలో జాప్యం రావటం విశేషం. శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. అద్దంకి పురపాలకసంఘం పరిధిలో కమిషనర్ డి.రవీంద్ర, గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ చేపట్టారు. సరిగ్గా ఉదయం 8:30 గంటలకు సర్వర్ పంపిణీలో సాంకేతిక లోపం తలెత్తింది. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో జాప్యం ఏర్పడింది. 11.30గంటలకు పింఛన్ల పంపిణీ పునః ప్రారంభం కాగా సాయంత్రం ఆరు గంటల సమయానికి అందిన సమాచారం మేరకు అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి పురపాలక సంఘం, గ్రామీణం, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు, జే.పంగులూరు మండలాల్లో కలిపి మొత్తం 42125 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా 93.3 శాతంతో 39306 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. పురపాలక సంఘం పరిధిలో పింఛన్ల పంపిణీ కమిషనర్ రవీంద్ర పరిశీలించగా మండలంలోని నాగులపాడు, బొమ్మనంపాడు గ్రామాలలో జరిగిన పింఛన్ పంపిణీని ప్రత్యేక అధికారి భీమయ్య, ఎంపీడీవో సింగయ్య పరిశీలించారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించడం అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, బత్తుల సత్యం, పత్తు మస్తాన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రీసర్వేపై రెవెన్యూ గ్రామ సభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లిలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ జరిగింది. భూముల రీసర్వేలో జరిగిన లోటు పాట్లపై ఈ సభలో అధికారులు రైతుల నుండి ఫిర్యా దులు స్వీకరించారు. రైతుల నుంచి 65 ఫిర్యాదులు అందాయని మండల తహశీల్దార్ వి లావణ్య తెలిపా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రోటరీ నివాళి



మార్టూరు, మేజర్‌న్యూస్: స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు గురువారం రోటరీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివా ళులర్పించారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు, సభ్యులు టి.శివరావు, కె.ఖాజా రావు, షేక్ ఖాజా హుస్సేన్, కె.రవిబాబు, వి.శేషుబాబు, బి.సత్యనారాయణ, సిహెచ్ సుబ్బారావు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి



అద్దంకి మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40 వ వర్ధంతి గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో జరి గింది. ఇందిరానగర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలో దేశంలో గరిబీహటావో నినాదంతో, భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాలరద్దు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం మొదలగు వినూత్న కార్యక్రమాలతో దేశాన్ని ప్రబల శక్తిగా మార్చినదని, చివరకు వేర్పాటు వాదుల తూటలకు బలి అయిన వీరనారి భారత రత్న ఇందిరా గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పి ఎల్ వి నరసింహరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, లక్కరాజు శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి అరటిపండ్ల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి శు క్రవారం అమావశ్య సందర్భంగా అరటికాయల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం ,అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ జరిగాయి. తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక, సుబ్రహ్మణ్య స్వామి వార్లకు జీవధ్వజ ఉష్ట్రవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ అనంతరం 11 అవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు అరటికాయల తో పూజా కార్యక్రమము నిర్వహించారు. స్వామివారికి మహానివేదన పంచ హారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు కు చెందిన న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పానకాల శ్రీనివాసరావు యశోద దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమీషనర్ తిమ్మానాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## 87.11 శాతం పింఛన్లు పంపిణీ: ఎంపీడీవో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని 17 సచివా లయల పరిధిలో 87.11 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. బండ్ల మూడి సచివాలయ పరిధిలో 96.11 శాతం, కె.వి పాలెం లో 93.02 శాతం, పల్లామల్లిలో 92.11 శాతం, మంచికలపాడు లో 91.08 శాతం, బోధవాడలో 90 శాతం, చంద్రపాడులో 89.15 శాతం, గాడిపర్తివారి పాలెం లో 89.76 శాతం, పులికొండలో 87.99, దేవరపాలెంలో 85.96 శాతం, ఇలపావులూరులో 84.96శాతం, నిప్పట్లపాడులో 85.46 శాతం, తొర్రగుడిపాడు లో 84.5 శాతం, చినరావిపాడు లో 85.71 శాతం, ఆర్ ఎల్ పురంలో 84.69శాతం, పినాయుడుపాలెంలో 84.54శాతం, రామచంద్రా పురంలో 82.76 శాతం, గోనుగుంటలో 77.2 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని, రాత్రికి 95.శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు.

## బదురుల విద్యార్థులకు దీపావళి మందులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ కే ఆర్ బదిరు ల పాఠశాలలో మద్దాళి పవన్ కుమార్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని పవన్ కుమార్ తండ్రి శ్రీ అభయ సేవ ఫౌండేషన్, శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు బదిలీల విద్యార్థులకు దీపావళి మందులు మరియు పండ్లు పంపిణీ చేశారు. తొలుత మద్దాళి పవన్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్ కే ఆర్ బదిలీల పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కుమారుడికి ప్రతి సంవత్సరము పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని బదిరిల్ల పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేస్తున్న పవన్ తండ్రి డా. మద్దాళి మాధవరావు ధర్మపత్ని అంజనీ దేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమరాజుపల్లి వెంకట రమేష్ బాబు, సువర్చల, మంజునాథ్, భవ్య కార్తిక, శ్రీధర్ శర్మ, మనోజు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూజిలాండ్‌కు ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మలు శుక్రవారం న్యూజిలాండ్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో అక్కడి తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించనున్నారు. మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా హ్యాట్రిక్ విజేత పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మలు న్యూజిలాండ్‌కు వెళ్లారు. నవంబర్ 3,4 తేదీల్లో జరిగే వేడుకలలో పాల్గొననున్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు, న్యూజిలాండ్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై వేడుకల్లో ఎమ్మెల్యేలు చర్చించనున్నారు. భారీ ఎత్తున వేడుకలు నిర్వహించేందుకు మనఆంధ్ర తెలుగు అసోసియేషన్ విస్తృత ఏర్పాట్లు చేసింది.

# 'పల్లె పండుగ'లో పనులు నాణ్యతగా చేపట్టాలి

**డిసెంబర్ నెలాఖరిలోపు పనులన్నీ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులు ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి నాణ్యతతో పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన 1140 కొత్త పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ ఈ సంవత్సరం డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్పష్టం చేసారు. ఈ పనులకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఒంగోలు, దర్శి, ఎస్ఎన్ పాడు నియోజక వర్గాల పరిధిలోని మండలాల్లో చాలా వరకు పనులు ప్రారంభం కాలేదని, ప్రారంభం కాని పనులన్నీ వారం రోజుల్లో మొదలుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసఫ్‌కుమార్, పంచాయతీ రాజ ఎస్.ఈ బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యుఎస్ శాఖల ఈ.ఈలు, డి.ఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.





# దీపావళి సందడి...

**నగరంలో ప్రతీ ఇంటా టపాసుల మోత**

**ఆసక్తిగా తిలకించిన 'నరకాసుర వధ'**

**సెల్‌ఫోన్లలో బంధించిన యువత**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దీపావళి పండుగ సందడి ఒంగోలు నగరంలో కనువిందు చేసింది. ప్రతీ ఇంటా టపాసుల మోత మోగింది. కొవ్వొత్తులు వెలిగించి పండుగ విశిష్టతకు అద్దం పట్టారు. మహిళలు, చిన్నారులు ఇళ్లల్లో దీపాలు వెలిగించారు. ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని తాతా బిల్డింగ్స్ వద్ద నరకాసుర వధ అందరిని అలరించింది. నగరకాసుర వధ దృశ్యాలను యువత సెల్ ఫోన్లలో బంధించారు. వేలాదిగా నరకాసుర వధను తిలకించారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల జీవితాలకు భోరసాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని గార్లపేట రోడ్డులో గల సచివాలయం-1లో ప్రభుత్వం 2.0 పథకం మంజూరు చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరల నుంచి మహిళలకు ఊరట కల్పించేందుకు దీపం 2.0 పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సూపర్ 6 ఎన్నికల హామీలో భాగంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా ఏడాదికి 3 సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. దీపావళి కానుకగా దీపం 2.0 పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, వివిఆర్ మనోహరరావు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు చంద్రబాబు





**దర్శిలో పెన్షన్‌లు పంపిణీలో గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు మెచ్చిన - దర్శిలో పెన్షన్‌లు పంపిణీలో గొట్టిపాటి లక్ష్మిప్రజా నాయకుడు చంద్రబాబు అని, సమస్యలును సవాల్‌గా ఏడర్శాని సంపద ను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను శుక్రవారం దర్శి పట్టణం, 1వ వార్డ్‌లో గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండాకూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలలు ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీన పెన్షన్లు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దని గర్వంగా చెప్పుకుందాం అన్నారు ప్రతి కుటుంబంలో ఆనందం కనిపిస్తుంది. ప్రతి అవ్వ తాత బోసి నవ్వులతో చంద్రన్న మా కొడుకు అంటూ కితాబు ఇవ్వడం మనం చూస్తున్నాం. గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్ర ఖజానాను దివాళ తీయించారు. అయినా సంక్షోభంలో ఉన్న రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పంపిణీ చేస్తూ ఒక్కొక్కటిగా ఎన్నికల హామీని అమలు చేస్తూ మన కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంగా ముందుకు తీసుకు వెళుతున్నారు. ప్రతి పల్లెను ప్రగతి వైపు నడిపించేందుకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులను మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అన్నారు.దర్శి నియోజకవర్గంలో కూడా ప్రతి పల్లెలో సంక్రాంతి శోభ కనిపించే విధంగా 15 కోట్లతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు పనులను మనం ప్రారంభించుకున్నాం.ఇలా మన నియోజకవర్గంలో కూడా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాం విద్యా వైద్యం మౌలిక సదుపాయాల కల్పన పారిశ్రామిక అభివృద్ధి వలసల నివారణకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతూ అభివృద్ధి ధ్యేయంగా మనం అడుగులు వేస్తున్నాం ప్రజల ఆశీర్వాదం దేవుడి కరుణతో మన కూటమి పాలన ప్రజా పాలనగా ప్రజల కోసం పనిచేస్తూ దని ఇది మంచి ప్రభుత్వం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,కౌన్సిలర్లు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, మహిళలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భైరవకోనలో ఆఖండజ్యోతి ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో దేవస్థానం వారి సహకారంతో త్రిముఖ దుర్గాంబ భక్తబృందం కమిటీ అధ్వర్యంలో కార్తీకమాస అఖండజ్యోతి ఉత్సవాలు ఈనెల 3వతేది ఆదివారం మొదలు 30వతేది శనివారం వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు భక్తబృందం కమిటీ అధ్యక్షులు దుగ్గిరాల కోటయ్య స్వామి తెలిపారు. ఈసందర్భంగా కార్తీక మాసం నాలుగు సోమవారాలు భైరవ దుర్గాంబ భర్గలేశ్వర స్వాములకు పంచామృత ఫలాభిషేక పూజలు ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమార్చన అఖండ నామార్చన పూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించబడునని తెలిపారు.

అదేవిధంగా దేవస్థానం ఆవరణలోని అన్నపూర్ణా అష్టలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక దీక్షాపూజలు గురు పూజలు చండీయాగంలు నిర్వహించనున్నట్లు తేదీ 15-11-2024 శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా త్రిముఖ దుర్గాంబ అమ్మవారి దేవస్థానంలో కార్తీక అఖండజ్యోతి దర్శనం కలదని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మండలదీక్ష మాలధారణ, భవానీ మాలల దీక్షావిరమణ కార్యక్రమం నవంబర్ 25వ తేదీ సోమవారం యజ్ఞ చండీ హోమాలు నిర్వహించి అనంతరం అఖండజ్యోతిని దర్శించేదరని కార్యక్రమములన్నియు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో జరుగునని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అఖండ జ్యోతిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని అఖండజ్యోతి పూజల నిర్వాహకులు అన్నపూర్ణ కావిడి సుబ్బయ్య శిష్యులు దుగ్గిరాల కోటయ్యస్వామి తెలిపారు.

## ఆంధ్రా షెల్లి దేవులపల్లి 127 వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు, నా ఇచ్ఛయే గాక నాకేటి వెరపు అంటూ ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా దేవులపల్లి వారు భావ కవిత్వ ప్రచారానికి ఉద్యమించారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కే కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు దేవులపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మండల పరిషత్ అధ్యక్షురాలు సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీవో ఎం.కె.చక్రపాణి ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడేవారందరూ ఒకే రాష్ట్రంగా ఉండాలనే ప్రధానమైన డిమాండ్‌తో 1953 అక్టోబర్ ఒకటిన ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. తెలుగు మాట్లాడే 11 జిల్లాలను కలిపి ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డి టి సుకుమార్, ఈసీ పెద్దయ్య, వైసీపీ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువ లేనిదని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), యిర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, షేక్. గౌస్ బాషా, కొండలు, దర్శి ఏడుకొండలు, కొండిశెట్టి వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెంలో పురప్రముఖులు, పట్టభద్రుల సంఘం సభ్యులు, వాసవీ క్లబ్స్, వనితా వైష్ణవి క్లబ్‌ల ఆద్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఏర్పాటుకు అసు వులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి వారి త్యాగాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మెడికల్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నున్నా శివప్రసాద్ రావు, పట్ట భద్రుల సంఘం అధ్యక్షులు, అమరజీవి పొట్టి శ్రీరాము లు స్మారక స్మృతి పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, బాపట్ల జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రి, వాసవీ క్లబ్ అధ్యక్షులు శనగపల్లి మోహన కృష్ణ, కార్య దర్శి పేర్ల నాని, వేటపాలెం వైశ్య సంఘం అధ్యక్షులు చుండూరు శ్రీనివాస రావు, బడుగు బలహీవర్గాల రాష్ట్ర అధ్యక్షులు కట్టా నాతానీయులు, వుటుకూరి శ్రీమన్నాయణ తదితరులు ప్రసంగిస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు.

# ఉక్కు మహిళ ఇందిరాగాంధీ: గంటా అంజిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని. ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇందిరా గాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకం అన్నారు బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గంటా అంజి బాబు. ఇందిరా ప్రియదర్శిని గాంధీ 40 వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద మూడు రోడ్ల సెంటర్ నందు ఉన్న ఆమె విగ్రహానికి బాపట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోనెపుడి దేవరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా అంజిబాబు, మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, శీలం సాగర్, ఇసాక్, సురేష్ తదితరులు పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా అంజి బాబు మాట్లాడుతూ దేశంలోనే కాక యావత్ ప్రపంచంలోనే ఉక్కు మహిళగా ప్రపంచం మొత్తం గుర్తించే విధంగా భారత దేశ అభివృద్ధికి మొదట మాటగా ముందుండి నడిపించిన విధానం, మహిళలు ఏ విషయంలో తక్కువ కాదని ప్రతి విషయంలోనూ మహిళలు ముందుంటారని ప్రపంచానికి చాటిచెప్పిన తన చరిత్ర కలిగిన ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీలో మేమందరం ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు.

# కార్మిక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ ప్రముఖ పాత్ర




బాపట్ల, మేజర్‌న్యూస్: కార్మిక చట్టాలను సాధించడంలో ఏఐటియుసి ప్రముఖ పాత్ర వహించినది. ఎఐటియుసి 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బాపట్ల జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ఉత్సాహ భరితమైన వాతావరణంలో జెండాలు ఆవిష్కరించుట జరిగినది.బ్రిటిష్ కాలం నాడే 1920 సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ను ఏర్పాటు చేశారని. ఆనాటి నుండి ఈనాటి వరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కార్మికులను సంఘటిత పరచి కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి వారి హక్కుల పరిరక్షణ కొరకు ,వారి ఉద్యోగ భద్రత కొరకు, వారి వారి జీతభత్యాల కొరకు అనేక సంఘటిత పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించిన ఘనత ఏఐటీయూసీ ది. గడచిన 104 సంవత్సరములు కార్మికుల పక్షాన ఏఐటియుసి నాయకత్వం నిలచి కార్మిక శ్రేయస్సు కొరకు అనేక పోరాటాలు నిర్వహించినది. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా,కనీస వేతనాలు అమలు చేయకుండా,కార్మికులపై పని భారాన్ని పెంచుతూ వారికి పిఎఫ్ ,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించకుండా అనేక రకాలుగా ఉద్యోగులను, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

## ఉద్యాన పంటలలో రైతులకు శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యం లో 2024 25కు కింద రైతులు వ్యవసాయం, ఉద్యాన పం టలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం రెడ్డిపాలెం గ్రామంలో మం డల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు జరుగుతున్న పథకాలు ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందన్నారు. డిఆర్‌సి వ్యవసాయ అధికారి వివి శేషమ్మ మాట్లాడుతూ నేల ఆరోగ్యం భూసార పరీక్ష ఫలితాల కార్డులు గురించి వివరించి నేల ఆరోగ్యానికి కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు వరి సెనగ మినుము పొగాకు పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతి గురించి ఈ శిక్షణలో అవగాహన రైతులకు కలిగించడం జరిగిందన్నారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి కర దీపికను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ నవ్య, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా దీపం 2.0

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ దీపం 2.0 పథకాన్ని శ్రీకాకు ళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఈ పథకాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా పుల్లలచెరువు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 50 మంది లబ్ధిదారులకు నాయకుల, అధికారుల చేతులమీదుగా పంపిణీ చేశారు. శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. అయితే ఈ ఉచిత గ్యాస్ కోసం గ్యాస్ కనక్షన్ దారులు బుధవారం నుంచి బుకింగ్స్ ప్రారంభమై న సంగతి తెలిసిందే. దీపం-2 పథకంలో భాగంగా ఈ ఉచిత సిలిండర్లను ప్రభు త్వం అందిస్తుందని అన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నారని తెలిపారు. దీంతో పేదలపై గ్యాస్ భారం తగ్గుతుందని కూటమి ప్రభుత్వం భావిస్తోందని ఈ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేయ నున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నయీమ్ అహ్మద్, ఎంపీడీవో వసంతరావు నాయక్,ఎస్సై సంపత్ కుమార్, సర్పంచ్ బడి పాటి ఓబులేసు, ఎంపీటీసీ రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, గజ్వల్లి భాస్కర్, మేడికొండ లక్ష్మణ్, కుమారస్వామి, అనిల్, కలివెల సామేలు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సచివాలయాల వద్ద ధర్నాకి పిలుపునిచ్చిన సీపీఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇల్లు లేని నిరుపేదలకు నివాస స్థలాలు ఇవ్వాలంటూ నవంబర్ 18న సచివాలయాల ముందు ధర్నా చేపట్టేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు జల్దీ భాగ్య శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, బాపట్ల పట్టణంలో రెండు పెట్రోల్ బంకులు ఉన్నవి అని వాటిని ఎక్కువ పెంచి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని, పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో సరైన వసతులు కల్పించాలని ప్రజల సమస్యలపై సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమాలకు, పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ 100వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, బక్క వెంకట రామకృష్ణారెడ్డి, ఎం శ్రీనివాసరావు, ఆట్ల పోలి రెడ్డి, సన్నమూరి శ్రీనివాసరావు, మేకల బిజిలి బాబు, పొట్లూరి అంకమ్మరావు, మామి

## ఘనంగా దీపావళి వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని పంచాయతీల్లో గురువారం దీపావళి పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధతో చేసుకున్నారు. ముఖ్యంగా బాలబాలికలు పెట్టిన కాకర్స్ స్టాల్స్ దగ్గర తమకు ఇష్టమైనవి కొనుక్కో కొనుగోలు చేసి పర్వదినాన్ని వేడుక చేసుకున్నారు. ఈ సంవత్సరం ప్రతి వస్తువు రేటు విపరీ తంగా పెరిగినందున కొనుగోలుదారులు కొనుక్కో లేని పరిస్థితి ఏర్పడింది 500 రూపాయలు తీసుకుపోయినప్పటికీ కేవలం పది వస్తువులు కూడా రాలేదు ప్రతి ఎక్కువ ధరలు ఉన్నందువల్ల ఎవరు కొనుగోలు చేయలేకపోయారు ప్రతి ఒక్కరూ కేవలం కొవ్వొత్తులపై ఆధా రపడి తీసుకెళ్లి తమ ఇండ్ల ముంగిట వెలిగించుకున్నారు. మండల కేంద్రమైన ఎన్నికల్లో మూడు స్టాల్స్ ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపారం లేక వాళ్ళు దిగాలు పడ్డారు. ప్రతిష్టాలను స్థానిక తాసిల్దారు సువర్ణ, ఎస్సై మధుసూదన్ తనిఖీ చేశారు.

## గ్రామ పంచాయతీలో పింఛన్లు పంపిణీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి పెన్షన్ కార్యక్రమం జరిగినది. మండల కేంద్రంలో వెల్లిగండ్లలో స్థానిక ఎంపీడీవో ఓ.అన్నమ్మ స్వయంగా వచ్చి పెన్షన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ప్రతి గ్రామాల్లో కూడా ఆయా సిబ్బంది సచివాలయం సిబ్బంది తమ బాధ్యతగా ఇచ్చిన పెన్షన్లు వందశాతం పంపిణీ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పెన్షన్‌పంపిణీ కార్యక్రమంలో తెలియజేసి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11న మాదిగల సభను జయప్రదం చేయండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం వెదుల్లాచెరువు గ్రామంలో వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ కుమ్మరి కుంట రాజు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరించడం జరిగినది. ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ మేము తలాపావళి వేసుకొని రేపు జరగబోయే ఈనెల 11న అన్న వస్తున్నాడు కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం ఏసు మాదిగ, కాటి పోగు భార్నయ్య మాదిగ, చాగలమరి రవి మాదిగ, తగరం పాల్ రాజు మాదిగ, తగరం పిచ్చయ్య మాదిగ, తగరం బర్నబాస్ మాదిగ, జె.లాభాన్ మాదిగ, తాటిపోగు బాబు, నాగేష్, తగరం దేవ య్య, ఆశీర్వాదం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన దీపం-2 పథకం కార్యక్రమంలో భాగంగా మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు, బీజేపీ మండల అధ్యక్షులు రమణ, క్లస్టర్ ఇంచార్జిలు దేవబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘు, అబ్బురి శేషగిరి, అద్దేపల్లి దుర్గభవాని, తహసీల్దాత్, యంపిడిఓ, మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మ ంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం గిద్ద లూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంక ర్ ఆధ్వర్యంలో పట్టణ వివేకానంద కాలని లో ప్రారంభి ంచిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ ఆర్థికాభివృద్ధి, ప్రపంచ దేశాల లో భారత్ ను పేరు ప్రఖ్యాతులు తీసుకు రావడం కీలక పాత్ర పోషించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసు కోవడం కోసం సంతోషంగా ముందుకు రావడం కీలక ఘట్టం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధికా ర ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, యువ నాయకులు కె.కృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొన డం జరిగింది.

## రాష్ట్రస్థాయి హకీ పోటీలకు విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు చింతాయపాలెం విద్యార్థులు ఎంపికైనారని ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు అన్నారు.68 వ రాష్ట్రస్థాయి హాకీ పోటీలు నెల్లూరు జిల్లాలో 03 నుండి 5 వరకు జరిగే పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతాయ పా తం విద్యార్థులు అండర్- 14 బాలుర విభాగంలో తోట వెంకట నవీన్ జె రతీష్ రాజ అండర్ -14 బాలికల విభా గంలో ఏ. అక్షిత , షేక్ ఆయుష అండర్-17 బాల కల విభాగంలో కె.పావని,ఏ.సాయి లక్ష్మి పాల్గొం టారని పి డి ఎం. గోపి తెలియజేశారు.ఈ అభినందన కార్యక్రమములు ,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్:కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి క్లబ్ ,అమరజీవి పొట్టిశ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్ర హాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు విజయకుమార్ , క్లబ్ కార్యదర్శి బొలిశెట్టి రాంబాబు, తునుగుంట్ల సుబ్బారావు, లలిత బాబు,బొమ్మిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధవీడు వెళ్లే రహదారి గుంతలమయం



కంభం, మేజర్‌న్యూస్: కంభం నుండి అర్ధవీడు కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో తీవ్ర అవస్థలు పడుతున్న వాహనదారులు. ప్రతిరోజు వందల సంఖ్యలలో వాహనాలు ఆ దారి వెంట ప్రయాణిస్తూ ఉంటాయి. గత ప్రభుత్వం నుండి ఆ రహదారి అధ్వానంగా మారిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అంటూ వాహనాదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల దారులు ప్రతిరోజు ఆ దారి వెంబడే అర్ధవీడుకి వెళ్లి తిరిగి అక్కడి నుండి కంభం కు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గుంతల నిండా నీరు చేరి ఆ దారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు అవి చూసుకోకుండా ఆ గుంతలలో పడి గాయాలు ఆయన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయినా అధికారుల తీరు మారలేదని ప్రధాన రహదారిని ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడంతో అసలు అధికారులు ఉన్నారా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి కంభం నుండి అర్ధవీడుకు వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



కురిచేడు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ కురిచేడు వారి ఆధ్వర్యంలో శుక్రవారం పాత పోలీస్ స్టేషన్ దగ్గర పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కురిచేడు లయన్స్ క్లబ్ జోన్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి చేసిన మహా వ్యక్తిని, ప్రజల కోసం భవిష్యత్తులో వారికి మంచి స్థితి ఉండాలని తెలుగు మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంగా ఉంటే కలిగే అభివృద్ధిని ముందుగానే ఊహించి తాను ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడని అలాంటి వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని మానవసేవే మాధవసేవగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో కురిచేడు లయన్స్ క్లబ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా 15 మంది నిరుపేదలైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ ఎస్‌విఎస్ గుప్తా కూడా తన వివాహ మహోత్సవం సందర్భంగా నిరుపేదల మధ్య కేకుడు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణారావు, కోశాధికారి పెండ్యాల ప్రసాదరావు, సభ్యులు ఎలిశెట్టి రంగనాయకులు, కొత్త అయ్యప్ప శెట్టి, సూరే నాసరయ్య గుప్తా, ఎస్వీఎస్ గుప్తా ,శ్రీనివాసరావు, మెరువ సుబ్బారెడ్డి, నాగేంద్ర బాబు, పోలేపల్లి లక్ష్మీనారాయణ, గ్రంధి శాల అల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన




కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి పొగాకు బోర్డు వేలం కేంద్రం లో శుక్రవారం పొగాకు రైతులకు పొగాకు పంట ఉత్పత్తి నియంత్రణ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఒంగోలు వేలం నిర్వహణాదికారి జే.తులసి మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ దేశాల్లో పండిస్తున్న పొగాకు ఉత్పత్తి పరిమాణాల గురించి వివరించారు. పొగాకు గత సంవత్సరం లభించిన ధరలను చూసి అధిక ధరలకు బ్యారన్లు పొలాలు అధిక ధరలకు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయరాదు అని తెలియజేశారు. రైతులందరు బోర్డు సూచించిన పరిమితి మేరికే పొగాకును పండించాలని సూచించారు సైంటిస్ట్ డా.టీ. వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా నల్ల రేగడి నేలలలో శనగ, మినుము, కంది బోబర్లు మొదలైన పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ పొగాకు వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ -క్రాపింగ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది మరియు కొండేపి పొగాకు బోర్డు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు- బిట్రగుంట సప్లై ఛానల్‌ను పరిశీలించిన బింగినపల్లి రైతులు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బింగినపల్లి, పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతులు గురువారం పాలేరు బిట్రగుంట సప్లై ఛానల్‌ను బింగినపల్లి చెరువు వద్ద నుండి కందుకూరు మండలం జిల్లలమూడి వరకు ఛానల్ వెంట పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతాన కురిసే వర్షపు నీరు ఈ సప్లై ఛానల్ ద్వారా దిగువ న ఉన్న బిట్రగుంట, పాకల, ఊళ్ళ పాలెం, బింగినపల్లి గ్రామాలకు చెందిన 9 చెరువులకు నీరు చేరుతుంది. ఈ సాగునీటి చెరువుల ద్వారా వచ్చే నీటిపై ఆధారపడి వేల ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో సప్లై ఛానల్ లోని చిన్న చిన్న అడ్డంకులను కూడా తొలగించకపోవడంతో చెరువులకు నీరు చేరక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ పాలనలో ఈ సప్లై ఛానల్ పరిధిలోని కొన్ని గ్రామాలకు చెందిన నాయ కులు ఇరిగేషన్ అధికారులు సూచించిన నియమాలకు విరు ద్ధంగా సొంత పైపులైన్లను ఏర్పాటు చేసుకొని ఈ సప్లై ఛానల్ పరిధిలోని చివరి గ్రామాల చెరువులకు నీరు చేరకుండా ఇబ్బందులు పెడుతున్న విషయం వారు గ్రహించా మ న్నారు . ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు ఈ సప్లై ఛానల్ లో అక్రమ ంగా ఏర్పాటు చేసుకుని ఉన్నా పైప్ లైన్లను తొల గించి చివరి గ్రామాల చెరువులకు నీరు చేరే విధంగాచర్యలు తీసుకోవా లని వారు కోరారు. పాలేరు బిట్రగుంట సప్లై ఛాన ల్ లోని సమస్యలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాం గులు, సచివాలయం, వాలంటరీ వ్యవస్థల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో యస్ఐ ఎస్.మల్లికార్జునరావు, సిబ్బంది కలిసి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివాస్ నా దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడతానని ఇదే సందేశాన్ని నా తోటి దేశస్థులతో పంచుకుని వ్యాప్తి చేయటానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

## విజేతలైన విద్యార్థులకు ఎస్సై నగదు బహుమతులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మ రణ దినోత్సవంను పురస్కరించుకుని 9,10 తరగతుల విద్యార్థులకు" సైబర్ క్రైమ్ " విషయముపై వ్యాసరచనా పాటీలు నిర్వహించగా 60 మంది విద్యార్థులు పాల్గొన్నారని తమన మల్లికా ర్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చంద్రు రామకోటేశ్వరావు తెలిపారు.విజేతలకు భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య నగదు బహరుతులు అం దించారు.సయ్యద్ ఆలీయా మరియు డి సాత్విక లకు ప్రథమ స్థానం రాగా ఒక్కొరికి రూ 500లు ద్వితీయస్థానం వచ్చిన పెంకల గరికకు రూ 300లు, తృతీయ స్థానం వచ్చిన షేక్ నాజ్నికి రూ 200లు నగదు బహుమతులు అందించి అభినందించారు.ఇటీవల సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగు తున్నాయని వాటి ఎడల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, పోలీస్ రైటర్ లంకె నాగరాజు, పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాల్గున్నారు.

## కోనేటి పురంలో ఎంపీపీ పర్యటన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం కోనేటిపురం గ్రా మంలో వేమూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు ఆదేశాలుతో గత పది రోజులు నుంచి ఏం మ్మెల్సీ ఓట్లు చేర్పించడం మండల పరిధిలో జరుగుసున్నది.ఈ కార్యాక్రమము భట్టిప్రోలు ఎంపీపీ డి లలిత మల్లేశ్వరరావు మరియు మండల శ్రీన్యినర్ మోర్ల శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహి ంచారు.ఇప్పటివరకు సుమారు మండ లంలో 800 మందిని చేర్పించినట్లు, ఈనెల 6 వ తేదీ వరకు అవకాశము ఉందని తెలిపారు.ఏదైనాడిగ్రీ పాస్ అయిన వారు ఎమ్మెల్సీఓటుకు అర్హుల న్నారు. వైయస్సార్సీపి తరుపున గౌతమ్ రెడ్డి పోటి చేస్తున్నారు. వీరిని అత్యదిక మిఖజార్టితో గెలిపించి తలసినదిగా కోరుచున్నామన్నారు. కోనేటి పురం గ్రామంలో గ్లాడియేట్స్లు ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేయించి,వో టును అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, గ్రామప్రసిడెంట్ మోర్ల వెంకటెస్వరమ్మ,యం పీటీసీ మల్లోలు ఉషారాణి,నాగబాబు పాల్గొన్నారు.హెచ్ పోతరాజును,యస్. మానస ఎం మల్లికార్జునరావు,ఎం. నాగలక్ష్మి,ఐ శ్రవణ్, వై.సరిత,జి.శ్రీమన్,టి నాగపోతురాజు,అ ంకబాబులతోఎ మ్మెల్సీ ఓటుకు దర ఖాస్తు చేయించారు.

## ఖోఖో పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హైస్కూల్ విద్యార్థులైన వైష్ణవి,భార్గవి, ఆంజనేయులు నవంబర్లో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొనేందుకు ఈ మేరకు ఎంపికైనట్టు సంతనూతలపాడు హైస్కూల్ హెచ్ఎం యం.ప్రమోద తెలిపారు. పంగులూరు మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 బాలబాలికల ఖోఖో పోటీలకు సంబంధించి జిల్లా స్థాయి సెలక్షన్స్ నందు విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం సంతనూతలపాడు హైస్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులు వైష్ణవి, భార్గవి, ఆంజనేయులు లను హెచ్ఎం ప్రమోద, పీడీలు బి.శ్రీనివాస్ రెడ్డి, కే. మల్లికా రాణి, ఉపాధ్యాయులు ప్రశంసించారు. అదేవిధంగా హ్యాండ్ బాల్ నందు వర్షిత హేమ, అనే విద్యార్థినిలు ఎంపికయ్యారు.

## ఆర్.టి.సి డిపోను సందర్శించిన మున్సిపాలిటీ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్.టి.సి డిపోను శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సందర్శించారు. కనిగిరి డిపోకు వచ్చిన చైర్మన్‌కు ముందుగా డిపో మేనేజర్ మహమ్మద్ సయాన బేగం స్వాగతం పలికారు. ప్రజా రవాణా శాఖ ఉద్యోగులైన డ్రైవర్స్, కండక్టర్‌లతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిపో పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించేందుకు డిపో అభివృద్ధికి, డిపో పరిసరాల శుభ్రత, ఉద్యోగుల సంక్షేమకు పురపాలక సంఘం ద్వారా ఎలాంటి సహాయం కావాలన్న మున్సిపాలిటీ అధికారుల ద్వారా అందిస్తామని తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు, కనిగిరి మున్సిపాలిటీ కమిషనర్‌తో మాట్లాడి డిపోకు కనిగిరి మున్సిపాలిటీ నుండి త్రాగు నీరు సదుపాయం అందిస్తామని తెలిపారు.

## ఎన్ఎస్ విద్యాసంస్థలు ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ వ్యవసాయ, ఎన్ఎస్ ఉద్యాన, ఎన్ఎస్ లా కళాశాల నందు నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ .వి.ఎస్.కె రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి పొట్టి శ్రీరా ములు త్యాగాన్ని తెలుగు ప్రజల కోసం ఆయన పోరా డిన విధానాన్ని అమరజీవిగా తెలుగు జాతి గుర్తుపె ట్టుకునే రీతిగా తెలుగు వారికి తెలుగు మాట్లాడేవారు తెలుగు రాష్ట్రంగా ఉండాలని ఆయన సంకల్పాన్ని నెర వేర్చడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని ఈ సంద´ర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం తప్పదు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం తప్పదని దర్శి నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మారెళ్ళ శాఖ సమావేశం శుక్రవారం మట్టా శరభారెడ్డి భవన్‌లో డాకా కన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అసలే నిత్యవసర ధరలు పెట్రోల్ ధరలు పెరిగి, వరదలు వచ్చి ప్రజలు అల్లాడుతుంటే సర్దుబాటు చార్జీల పేరుతోటి విద్యుత్ ఛార్జీలు పెంచడం సమంజసం కాదని రమేష్ బాబు విమర్శించారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2020-23 మూడు సంవత్సరాల సర్దుబాటు చార్జీల పేరుతోటి ప్రజలపై 6,072 కోట్లు అదనపు వసూలు చేయడానికి అనుమతి ఇవ్వడం వాగ్దానానికి పూర్తి విరుద్ధమని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తిచేసి నీరు నింపి దిగువకు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనివల్ల పశ్చిమ ప్రకాశం కరువు తగ్గుతుందని వ్యవసాయ ఉపాధి లభిస్తుందని ఆయన వివరించారు. ముండ్లమూరు మండల కార్యదర్శి సుంకర.అంజిరెడ్డి మాట్లాడుతూ ముండ్లమూరు మండలంలోని పెండింగులో ఉన్న రోడ్లను వెంటనే సి సి రోడ్లు మంజూరు చేసి పూర్తిచేయాలని వాగులకు బ్రిడ్జిలు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బోడాల వీరాంజనేయులు, జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఎర్రిబోయిన కోటయ్య,మట్ట మహాలక్ష్మమ్మ, సుంకర సుజాత శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం షాపు వద్దంటూ అయినముక్కల మహిళలు రాస్తారోకో



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శుక్రవారం సాయంత్రం అయినముక్కల గ్రామానికి చెందిన గ్రామస్తులు మహిళలు కర్నూల్, గుంటూరు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. కర్నూల్, గుంటూరు ఇరువైపుల వాహనాలు విషయం తెలుసుకున్న ఎస్ఐ వి.మహేష్ వచ్చి ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగించకండి అన్నారు. ఆ గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి మద్యం షాప్ వద్దు అంటూ నిర్వహించారు. మేమంతా పేదవాళ్ళం. ప్రతిదానికి అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా గ్రామంలోకి వెళ్లి రావాలి. గ్రామం దగ్గర దోవలో మద్యం షాపు పెడితే ఆడవాళ్ళం తిరగటం ఇబ్బంది అవుతుంది. అందువలన మద్యం షాపు ఇక్కడ పెట్టడానికి మేము అంగీకరించం అంటూ అయిన ముక్కల గ్రామానికి చెందిన మహిళలు గ్రామ ప్రజలు శుక్రవారం ఆందోళన చేశారు. రోడ్డుకు అడ్డంగా కూర్చుని వాహనాలను నిలిపివేశారు. చివరకు ఎస్ఐ వి.మహేష్. పోలీస్‌లు వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపులను కేటాయించడంతో ఈ మద్యం షాపును గ్రామం వెళ్లే ఒక ప్రైవేట్ స్థలంలో గ్రామం దగ్గర మద్యంలో షాపు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకు సంబంధించి గ్రామం పక్కనే షాపు నిర్మాణం కోసం మట్టి తోలినారు. ఇది గమనించిన మహిళలు ప్రజలుతామంతా పేదవాళ్లమని, ప్రతిదానికి గ్రామంలోకి వెళ్లి రావాల్సి వస్తుందని చెప్పారు. వివిధ రకాల పనుల కోసం వెళ్లే మహిళలు రాత్రిపూట రావా లంటే భయంగా ఉంటుందని, మద్యం షాపు పెడితే తమకు మద్యం సేవించిన వారి ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మహిళలు ఆందోళన చెందుతున్నారు. మద్యం షాపు అక్కడ పెట్టనివ్వకుండా చూడాలని ఆందోళన మొద లు పెట్టాం.

## డిసెంబర్ నాటికి పది సిలబస్‌ను పూర్తి చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత విద్యార్థుల హాజరు పట్టికను ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో సిలబస్ గురించి చర్చించినట్టు ఆయన తెలిపారు ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో 10వ తరగతి బోధించే ఉపాధ్యా యులు డిసెంబర్ నెల చివరి కల్లా పూర్తి చేయాలని డిఇఓ కిరణ్ కుమార్ వెల్లడించారు. 10వ తరగతిలో విద్యార్థులు అందరూ పాస్ కావడానికి సబ్జెక్టులను వారిగా ఉపాధ్యా యులు నుండి పరీక్ష సన్న దత్త ప్రణాళికలను తీసుకోవడం జరిగిందన్నారు. ఒక్కొక్క సబ్జెక్టులో వారు అనుసరిస్తున్న బోధన పద్ధతులు పరీక్ష విధానంలో తెలుసుకుని ఏడు సబ్జెక్టుల ఉపాధ్యాయులను అభినందించడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయానికి ఇద్దరు లేక ముగ్గురు విద్యార్థులు దత్తత తీసుకొని మార్కులలో సబ్జెక్టులలో క్వాలిటీ ఉండేలా ఖర్ఫీద్ ఇవ్వాలని సూచించడం జరిగిం దన్నారు. అనంతరం మన బడి మన భవిష్యత్ కార్యక్రమం ఎంతవరకు పూర్తి అయిందని ఎంత మేర పెండింగ్ ఉందో అడిగి తెలుసుకున్నారు. డీఈఓ వెంట మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్రవదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.లక్ష్మీనారాయణ ఉన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ నగదు పంపిణీలో హై డ్రామా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల ంలోని పోలవరం సచివాలయానికి చెం దిన వెల్ఫేర్ అసిస్టెంట్ జగన్నాథం జస్వ ంత్ వృద్ధాప్య పెన్షన్ 32,17,500 నగదు ను బుధవారం దర్శిలో కెనరా బ్యాంక్ నందు డ్రా చేసుకొని తన బావ లింగ తోట రవి కిషోర్ కారులో శంకరాపురం వెళ్ళాడు. శంకరాపురం వెల్ఫేర్ అసిస్టెం ట్ ఇట్టా చంద్రశేఖర్ సెలవులో ఉన్నం దున శంకరాపురం పెన్షన్ అమౌంట్ 13,86,500 రూపాయలు,పోలవరం పెన్షన్ అమౌంట్ 18 లక్షల 31,000 రూపాయలు మొత్తం అమౌ ంట్‌లో సుమారు 12 లక్షల వరకు పెన్షన్లు పంచి మిగిలిన అమౌంట్ను ఒంగోలు తీసుకొని వెళ్లి శంకరా పురం వెల్ఫేర్ అసిస్టెంట్ ఇట్టా చంద్రశేఖర్ కు ఇచ్చే సమయంలో బ్యాగులో ఐదు లక్షల బండిల్ కనిపించలే దని,బ్యాంకులో డ్రా చేసే సమయంలో మొత్తం అమౌంటు ఉన్నదని మధ్యలో ఎలా మిస్స యిందో తనకు తెలియదు అని అన్నారు. దీనితో అధికారులు లో టెన్షన్ మొదలు అయ్యింది. దీనిపై యంపిడిఓ ఆర్. జనార్ధన్ సచివాలయం సిబ్బంది పై సీరియస్ అయ్యారు.దీని పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తానని, అతని పై శాఖ పరమైన చర్యలు తీసు కుంటానని, క్రిమి నల్ కేసు నమోదు చెస్తామని ఆయన హెచ్చరిం చారు. ఏమి చేసారో గాని శుక్రవారం పెన్షన్‌లు పంపిణి చేశారు.

## యువకుడు అనుమానాస్పద మృతి మూకిరి కోటయ్య



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలం లోని మంతెనవారిపాలెం గ్రామంలో గొడైల విషయంలో గురు వారం పంచాయతీ జరిగిందని ఆ పంచాయతీలో ఏం జరిగిందో మూకిరి కోటయ్య (22) మనస్తాపంతో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున సుమా రు ఐదు గంటల సమయంలో మంతెన వారి పాలెం గ్రామ శివారు లోని ఓ వేప చెట్టుకు ఉరిపోసుకుని చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వావిలేటిపాడులో పెన్షన్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాగులేటిపాడు గ్రామంలో ఉదయం ఆరు గంటల నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్ర మం చేపట్టారు. ఈ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకేరోజు పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే ఉద యం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు సర్వను రాకపోయినా పెన్షన్ పంపిణీ మాత్రం ఆపకుండా పూర్తి చేయడం జరిగింది అన్నారు. అయితే గతంలో ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం గ్రామ వాలంటీర్లు పంపిణీ చేసేదని అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ సచివాలయం ద్వారా వాళ్ళ ఇంటికి వెళ్లి పెన్షన్ అందించడం జరుగు తుందన్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ గుర్తు చేశారు.

## తల్లి కూతురు దుర్మరణం

### అల్లూరు గ్రామంలో విషాదఛాయలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామం నత్తలవారి పాలెం కు చెందిన నత్తల వజ్రమ్మ ఆమె కూతురు శిరీష కావలిలో ఉదయం తెల్ల వారుజామున రైల్వే ట్రాక్ దాటు తుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని తల్లి కూతురు దుర్మరణం పాలయ్యారు తెలవగా అల్లూరు గ్రామంలో విషాదఛా యలు అలుముకున్నాయి.

## ఉమ్మడిఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థలలో సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు శ్రమించి పోరాటంచేసి సాధించిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడినట్లు అదేవిధంగా దేశంలో మొదటి బాషాసంయుక్త రాష్ట్రంగా అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయానికి అనుగుణంగా నవంబర్ ఒకటవతేదిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందోలు గ్రామంలో ప్రారంభమైన ఎమ్మెల్సీ ఓటరు నమోదు, అవగాహనా కేంద్రం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం చందోలు గ్రామంలో ఉమ్మడి గుంటూరు- కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, అవగాహనా కేంద్రాన్ని ప్రారంభించినారు. కావున చందోలు పరిసర గ్రామ ప్రాంత డిగ్రీ ఉత్తీర్ణులైన పట్టబద్ధులందరూ ఈ కార్యక్రమంలో తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు మన హక్కు! ఓటు వేయడం మన బాధ్యత!. మండల పార్టీ అధ్యక్షు లు మహమ్మద్ ఆఫ్జాల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి,గ్రామ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రజాక్, నాయకులు నిజాం, మీరా,మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, సరోజినీ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పట్టభద్రులు, పార్టీ కార్యాలయ సిబ్బంది నర్రా గోపి, ఐటీడీపి మెంబెర్ మాట్లాపూడి నిఖిల్ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగ ట్రూ అప్ చార్జీలను కూటమి ప్రభుత్వమే భరించాలి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం వై ఎస్ ఆర్ సి పి వలె గతంలో వాడుకున్న విద్యుత్ చార్జీల ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపమని హామీ ఇచ్చిన తెదేపా, జనసే న,బిజెపి కూటమి ప్రభుత్వం ట్రూ అప్ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని ఏ ఐ టి యు సి, వ్యవసాయ కార్మిక సంఘం అనుబంధ సిపిఐ పార్టీ కోరింది. నవంబర్ విద్యు త్ బిల్లులతో కలిపి వసూలు తలపెట్టిన రూ.6,072. 86కోట్ల సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించి త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు జెల్డీ భాగ్యశ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ అంశ ంపై విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటుచేసి విశాల ఐక్యత ద్వారా రాష్ట్ర వ్యాప్త కార్యా చరణలో భాగస్వామ్యం కావడం జరుగుతుందన్నారు.

## దొడ్డిచింతల గ్రామంలో సభ్యత్వ నమోదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్మ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు సభ్యత్వ నమో దు చేసుకోవాలని అలాగే సభ్యత్వ నమోదు తో పాటు పార్టీకి తమ వంతు సహకారంతో ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటపాటి రమేష్ రెడ్డి, కోటపాటి శ్రీనివాసులు రెడ్డి, మెనపాటి నారాయణ, గాదె జయరాం రెడ్డి, గాదె వెంకటరామిరెడ్డి, గాదె వెంకటరామిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కొర్రు బాబు, తాళ్లూరి గురవయ్య, సౌలు, మండల నాయకులు గ్రామంలోని తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు డెటాల్ సోప్స్ పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల విద్యా వనరుల కేంద్రం నందు డెటాల్ ఇండియా హ్యాండ్ వాష్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలకు డెటాల్ సోప్స్ ఉచితంగా పంపిణీ చేశారు. గౌరవ మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు వారి చేతులను పరిశుభ్రంగా వినియోగించాలని తెలిపారు. గౌరవ మండల విద్యాశాఖ అధికారి ఎం.కొండలరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి డెటాల్ వారు పాఠశాలలను ఎంపిక చేసుకొని వారి పాఠశాలలో డెటాల్ కిట్లు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి.మస్తాన్ నాయక్, ఎం.కొండల రావు, డెటాల్ ఏరియా కోఆర్డినేటర్ టి.లక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎంటిలు సాయికుమార్ పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా నామన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యక్రమాల్లో బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు. బాపట్ల మండలం కొండుబొట్లపాలెం పంచాయతీలోని జెపి నగర్ కాలనీలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం లో పాల్గొని పెన్షన్ల పంపిణీ చేశారు అనంతరం తూర్పు బాపట్ల నందిరాజు తోట సచివాలయంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలోని సూపర్ సిక్స్ లో భాగంగా దీపావళి కానుకగా దీపం -2 ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభోత్సవం లో పాల్గొన్నరు. వ్వారితో పాటు బాపట్ల జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్, ముక్కమాల సాంబశివరావు, తహసిల్దార్ సలీమా, ఎంపీడీవో బాబురావు, ఈవో పి ఆర్ ఆర్ డి పులి శరత్ బాబు, చెన్నుపాటి కిషోర్, కందుల బాబు, కనకరాజు, సాంబశివరావు జనరల్ సెక్రెటరీ, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్, ఇండియన్ గ్యాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ మెంబర్‌గా వైద్యం శాంతారం నియామకం హర్షణీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతారాం ను టీటీడీ పాలకమండలి సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కనిగిరి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు శుక్రవారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయి బ్రాహ్మణ జిల్లా సాధికార సమితి అధ్యక్షులు పాలూరి సత్యం, కనిగిరి బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పాలక మండళ్లల్లో నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వెంటనే అమలు చేయడం సంతోషకరమని అన్నారు. మొదటి నుండి నాయి బ్రాహ్మణ సంగీయులు తెలుగుదేశం పార్టీ వెంట నడిచి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణుల కు చట్టసభల్లో అడుగుపెట్టే విధంగా అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కనిగిరి మనోహరావు, పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి వాసుదేవరావు, రాచర్ల వెంకటనారాయణ, ఈదర రవికుమార్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ బృందం దీపావళి టపాసులు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో దీపావళి పండుగ శుభ సందర్భంగా పట్టణంలోని బదిరుల పాఠశాలలోని మూగ, చెమిటి పిల్లలకు రామ్ నగర్‌లోని బాలసదన్ పిల్లలకు పరుపులు, స్వీటు, దీపావళి మందులు, బొమ్మరిల్లులోని 60 మంది చిన్నపిల్లలకు దీపావళి మందులు స్వీట్స్ పంపిణీ చేశారు. పిల్లలకు భోజనం క్రింద రూ 5 వేల రూపాయలు వితరణ చేశారు. క్లబ్ సభ్యులు మెండా ప్రభాకర్, పొట్టి రాఘవ, మా బూబాషా, సయ్యద్ ఇక్బాల్, అయినా బత్తిన ప్రకాష్, చంద్ర బాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చలవాది శ్రీహరి, కార్యదర్శి రాజేష్, కోశాధికారి కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు కూరపాటి రమేష్, మంగళగిరి నరసింహారావు, వివి రమణ, సిబి మైకేల్, సోమినేని సురేష్, మిరియాల కృష్ణమూర్తి, నోబుల్, అమరా సతీష్, డివి రాఘవ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రీజనల్ చైర్మన్ చిట్టెం రెడ్డి శ్రీనివాసరెడ్డి, జోన్ చైర్మన్ నైనాల రామకృష్ణ పాల్గొన్నారు.

# మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వం 4 నెలలు కావచ్చిన కొత్త టెండర్లు పిలవకపోవడం పాత కాంట్రాక్టర్లను కొనసాగించడం, స్మార్ట్ మీటర్లు త్వరగా అన్ని సర్వీస్‌లకు బిగించడం చూస్తుంటే మీటర్ రీడర్లను పొమ్మనకుండానే పొగ పెట్టునట్లు ఉందని యూనియన్ నేతలు అన్నారు. ఈ వ్యవస్థ నేడు స్మార్ట్ మీటర్ల రూపంలో మీటర్ రీడర్ల ఉపాధికి ముప్పు వచ్చిన తరుణంలో విద్యుత్ ఉన్నతాధికారులు మీటర్ రీడర్లకి ఇచ్చిన మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీని అమలు చేసి వారి కుటుంబాలను రోడ్డున పడకుండా చూడాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, లేనియడల మీటర్ రీడర్స్ అందరూ ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐటిఎస్ జిల్లా సెక్రెటరీ శ్రీరామ్ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు కే. అంజయ్య, ఏఐటియుసి నగర అధ్యక్షుడు మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కె. సిద్దయ్య, జిల్లా కోశాధికారి సాజిద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు గొప్ప రాజు నారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లు పంపిణీ ప్రారంభం



కొండేపి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉన్న సంవత్సరానికి మూడు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించే దీపం-2 పథకం శుక్రవారం ప్రారంభ కార్యక్రమం కొండపిలోని శ్రీ శ్రీ రామ్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ప్రాంగ ణంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ పి.డి హౌసింగ్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు దీపం-2 పథకం విది విధా నాల గురించి లబ్ధిదారులకు వివరించారు. దీపం పథకం సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 1967 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మండల తాసిల్దార్ పి.మురళి, ఎంపీడీవో రామాంజనేయులు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ శివరామకృష్ణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి ప్రతాప్ పాల్గొన్నారు.

## పెన్షనర్ "గౌస్ భాష "మృతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో నివాసం ఉంటున్న పెన్షనర్ షేక్ గౌస్ బాషా (79)మృతి చెందారు. చీమకుర్తి మండల పెన్షనర్ల సం ఘం నాయకులు గౌస్ భాష భౌతికాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, ఆజాద్, గోపి, ఉప్పుతోళ్ల నారాయణ, షేక్ ఖాదర్ వలి, పి. సుబ్బారావు, వెంకట్రావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని దుప్పి మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం దుప్పిని ఢీ కొనగా మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. మండలంలోని పోలవరం క్రాస్ రోడ్డు సమీపంలోని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చెరువుల వద్ద గుర్తు తెలియని వాహనం దుప్పిని డికొట్టింది. ఆ సంఘటనలో దుప్పి అక్కడిక్కడే మృతి చెందింది. ముండ్లమూరు సమీపంలోని ఈ నలులో నుండి వారం క్రితం మూడు దుప్పులు తప్పించుకొని పోలవరం పోలలోకి వచ్చాయాని రోడ్డు దాటే సమయంలో వాహనం దికొట్టిందని పశు కాపారులు తెలిపారు. ఒంగోలు ఫారెస్ట్ రెంజర్ నరసింహ రావు సంఘటన స్థలాని పరిశీలించారు. పశు వైద్యశాలలో డాక్టర్ విజయ లక్ష్మి పంచనామ నిర్వహించారు.

## ఎన్టీఆర్ భరోసా పేదలకు ఉపయోగం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతునిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ పంపిణీని ప్రతి ఒక్కరు సద్వినియోగం సుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ కత్తి కిషోర్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మురారి నరసయ్య, వృద్ధులు పాల్గొన్నారు.

## హిందూ సంప్రదాయాన్ని అలవర్చుకోవాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు హిందూ సంప్రదాయని, సంస్కృత్తులు అలవర్చుకొని, హిందూ సాంప్రదాయం పట్ల భక్తి భావనలతో మెలగాలని గ్రామ సర్పంచ్ కూరపాటి మల్లేశ్వరి నారాయణస్వామి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల లో హిందూ సాంప్రదాయం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి అధికారులు భగవద్గీత పుస్తకాలను సుమారు 150 మంది విద్యార్థులకు పంపిణీ చేసి భగవద్గీత పై విద్యార్థులకు అవగాహన కలిగేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.